Smart Village - Smart Ward
Towards Smart Andhra Pradesh

GOVERNMENT OF ANDHRA PRADESH

# స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ దిశగా
# స్మార్ట్ విలేజ్ – స్మార్ట్ వార్డ్





**డ్రాఫ్ట్ మాన్యూల్**

ఎన్. చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్



## తొలిపలుకు

వృద్ధి మరియు సుస్థిర అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని పునర్‌నిర్మించడం కోసం నాపై విశ్వాసం ఉంచిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రాష్ట్ర బహుముఖ అభివృద్ధికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తున్నది. 2022 నాటికి ఉన్నత పనితీరు కనబరిచే రాష్ట్రాలలో ఒకటిగా ఈ రాష్ట్రాన్ని చేర్చాలనే మా ఉద్దేశం. స్వర్ణాంధ్రప్రదేశ్/సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ విజన్ సాఫల్యత కోసం ప్రభుత్వం జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని చేపట్టింది. ఏడు అభివృద్ది మిషన్లను, ఐదు కార్యకలాపాలు మరియు ఐదు గ్రిడ్లు, విద్యుత్, త్రాగునీరు, గ్యాస్, రోడ్డు అనుసంధానం, బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంను ఏర్పాటు చేశాము. ప్రతి గ్రామాన్ని, వార్డును స్మార్ట్‌గా చేయాలనేది మా కల. ప్రాథమిక 20 నాన్-నెగోషియబుల్ అభివృద్ధి సూచికలలో సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి స్మార్ట్ సిబ్బంది మద్దతుతో స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తూ స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తిగతంగా సమిష్టిగా సమాజానికి సాధికార మివ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్మార్ట్‌గా చేయడానికి ఇది దోహదపడుతుందని విశ్వసిస్తున్నాము.

అభివృద్ధి ప్రక్రియలో ప్రజలు /సమాజం భాగస్వామం లేకుండా పూర్తిస్థాయిలో ఈ లక్ష్యసాధన చేయలేమని భావిస్తున్నాము. బయటి నుండి ఎవరో ఒకరు వస్తారని ఎదురుచూడకుండా అభివృద్ధి ప్రక్రియలో సమిష్టి సహకారానికి క్రియాశీలకంగా ముందుకు రావాలని, మహిళా స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు) వంటి సామాజిక ఆధార సంస్థలకు సహాయపడాలని, ఈ భావనను చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరుతున్నాను.

అభివృద్ధి ప్రక్రియలో మార్గదర్శకంగా, తోడ్పాటుగా ఈ ఉద్యమంలో చేరాలని ప్రజాప్రతినిధులు, ఎన్.ర్.ఐ.లు, నివాసేతర గ్రామస్తులు (ఎన్‌ర్‌విలు), కార్పోరేటు సంస్థలు, ఫిల్మ్‌కమ్యునిటీ, మీడియా, ఎన్‌జిఓలు, ఇతర ప్రముఖులను ప్రోత్సహిస్తున్నాను.

ప్రతిగ్రామం, వార్డు స్వయం సమృద్ధికి, చివరిమైలు వరకు ముందస్తు సమ్మిళిత వృద్ధికి, సమిష్టి చర్యల ద్వారా ప్రస్తుతమున్న విజ్ఞానం, నైపుణ్యాల మెరుగుదలకు వేదికలను నిర్మించి తగిన టెక్నాలజీని పాటించి, లభ్యమయ్యే సేవలను అధికం చేసి, ప్రస్తుతమున్న వనరులను గరిష్టస్థాయిలో ఉపయోగించుకోవాలని అందరు వ్యక్తులను, సమాజ సభ్యులను, సంస్థలను కోరుతున్నాను.

గ్రామాలను, వార్డులను స్మార్ట్‌గా చేసేందుకు మన వ్యూహాన్ని పటిష్టపరచడానికి ముసాయిదా మ్యాన్యువల్ పంచుకోవడం, మీ అభిప్రాయాలు కోరడం సంతోషంగా ఉంది. స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డ్‌కోసం ప్రత్యేకంగా రూపొందుంచిన పోర్టల్ (www.smart.ap.gov.in)లో మీ అభిప్రాయాలు తెలుపవచ్చు. 15 రోజుల సమయంలో ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు కొత్త లోచనలు కలిగించి సంచిత సూచనల కోసం సెమినార్లు, ప్రజాప్రసంగాలు, చర్చలు, పాఠశాలల్లో కళాశాలల్లో, గ్రామ సభలలో, ఇతర పబ్లిక్ ఫోరాలలో నిర్వహించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరడమయింది. స్మార్ట్ చర్యలగురించి పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ఎన్‌ర్‌ఐలు, ప్రముఖులు, మేధావులు, విద్యార్థులు వంటి వారితో రెగ్యులర్‌గా చర్చలు జరుపుతూ వారి నుండి సమాచారాన్ని స్వీకరిస్తాను.

2014, అక్టోబరు, నవంబరులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రూపొందించిన సూక్ష్మ ప్రణాళిక డేటా ఆధారంగా కేంద్ర ప్రభుత్వ తాజా సన్‌సత్ దర్శ్ గ్రామయోజన, స్వచ్ఛ భారత్, జన్‌ధన్ యోజన కార్యకలాపాలతో కలుపుకొని స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ కోసం స్మార్ట్ విలేజ్ 2014/స్మార్టు వార్డు విధానాన్ని అమలు పరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతున్నది.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | నేపథ్యం - ప్రభావవంతమైన సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి విధానం | 3 |
| 2. | స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కోసం ప్రభుత్వ విజన్ - భాగస్వాముల ద్వారా ప్రేరేపించబడే సామాజిక చర్య | 6 |
| 3. | భాగస్వాములు - సామాజిక చర్యలకోసం ప్రేరణ | 11 |
| 4. | కార్యక్రమ అంశాలు సూచించిన కార్యకలాపాలు | 15 |
| 5. | సంస్థాగత ఏర్పాటు మరియు నిర్వహణ యంత్రాంగం | 19 |
| 6. | స్వీయ మదింపు మరియు అభ్యాసన విధానం | 20 |
| 7. | అనుబంధం - G.O. on JBMV Committee (G.O.Ms.No. 22) | 22 |
| 8. | అనుబంధం - Swachh Bharat Mission (Gramin) - Guidelines | 25 |

# 1. నేపథ్యం – ప్రభావంతమైన సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి విధానం:

ప్రభావంతమైన సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి వుంది. అభివృద్ధి చెందిన రాష్ట్రంగా దేశంలో 3 ఉత్తమ రాష్ట్రాలలో ఒకటిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాన్ని స్వర్ణాంధ్ర 2029 అనే విజన్ ఉంది. విజన్ సాధనకు ప్రభుత్వం మిషన్ ఆధార అప్రోచ్‌ను అవలంభించింది. స్టేక్‌హోల్డర్ల భాగస్వామ్యాన్ని కోరుతూ అవగాహనా కార్యక్రమాలను ప్రారంభించింది.

**ఏడు మిషన్లు:** ముఖ్యమైన ఆర్థిక, వృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో ప్రభుత్వం దిగువ ఏడు మిషన్లను రూపొందించింది.

1. ప్రాథమికరంగ మిషను
2. సామాజిక సాధికార మిషను
3. విజ్ఞాననైపుణ్యాభివృద్ధి మిషన్ - విజ్ఞాన సబ్-మిషన్, నైపుణ్య సబ్-మిషన్
4. పట్టణాభివృద్ధి మిషను.
5. పరిశ్రమ రంగ మిషను
6. మౌలిక సదుపాయాల మిషను
7. సేవారంగ మిషను - ఐటి సబ్- మిషను, టూరిజం సబ్-మిషన్

ఈ మిషన్లు, స్టేక్‌హోల్డర్లందరి భాగస్వామ్యంతో నూతన అభివృద్ధి ప్రక్రియలో వార్షిక ప్రణాళికలుగా ఏకీకృతం అవుతాయి. మిషన్ అప్రోచ్ కీలకాంశం ఏమిటంటే; ప్రాథమిక, సామాజిక, ర్థిక, మౌలిక సదుపాయాలు కల్పించడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని సృష్టించడం, వనరుల వినియోగ సామర్థ్యం పెంచడం కోసం గుర్తించిన రంగాలలో వృద్ధి అంశాలపై దృష్టిపెట్టడం.

**ఐదు కార్యకలాపాలు:** ఏడు మిషన్ల క్రింద ఉద్దేశాల సాధనకు ప్రభుత్వం దిగువ ఐదు కార్యకలాపాలను ప్రారంభించింది.

1. **పేదరికంపై గెలుపు:** ఈ కార్యక్రమం వ్యూహం ఏమిటంటే, స్వయం సహాయక బృందాల సామర్థ్యాన్ని పెంచడం. ఉపాధి కల్పించడం, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని వేగంగా తగ్గించడం.
2. **పొలం పిలుస్తోంది:** సుమారు 7.6 మిలియన్ల రైతుల ఆదాయం పెరగడం కోసం సాంకేతిక, ఆర్థిక రంగాలను కలుపుతూ లాభదాయకంగా చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.
3. **బడి పిలుస్తోంది:** విద్య అనేది పిల్లల హక్కు అని బాల బాలికలందరూ ప్రాథమికం నుండి 8 వ తరగతి వరకు చదవాలనే అవగాహనను కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం.
4. **నీరు – చెట్టు:** ఇది ఒక నీటి నిర్వహణ విధానం. రాష్ట్ర ర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో నీటిని అత్యంత సమర్థవంతంగా వినియోగించుకొని దృష్టి పెట్టడం ఇందులో చేరివుంటుంది.

5. **స్వచ్ఛ ఆంధ్ర:** ఈ కార్యక్రమంలో ప్రధాన అంశం ఏమిటంటే, గ్రామాలు, వార్డులు, నగరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఇందులో వీధులు, కాలువల శుభ్రత, సంస్థల శుభ్రత, పాఠశాలలు, ఏడబ్ల్యుపి, జిపి, ఉప-కేంద్రాలు, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ చేరి వుంటుంది. మరుగుదొడ్ల వినియోగం, చేతులను శుభ్రపరచుకోవడం, సురక్షిత నిర్వహణ, త్రాగునీటి నిల్వకు సంబంధిచి వ్యక్తిగత అలవాట్లపై అవగాహన ఇందులో చేరి వుంటుంది.

**ఐదు గ్రిడ్లు:** దిగువ 5 గ్రిడ్లను ఏర్పాటుచేయడం ద్వారా ప్రాథమిక సదుపాయాలను పొందేందుకు ప్రతి కుటుంబానికి అనుసంధానం చేసే విజన్ ప్రభుత్వానికి ఉంది.

1. **వాటర్ గ్రిడ్ :** క్రమం తప్పకుండా త్రాగునీటిని సరఫరా చేయడం.
2. **రోడ్డు గ్రిడ్ :** అన్ని మార్గాల ద్వారా ప్రవేశం ఉండేలా చూడడం
3. **పవర్ గ్రిడ్ :** గృహాలకు, పరిశ్రమలకు 24 x7 నిరంతరాయ విద్యుత్ సరఫరా, వ్యవసాయానికి 9 గంటలు సరఫరా.
4. **సహజ వాయు గ్రిడ్ :** నిర్దిష్ట కాల వ్యవధిలో ప్రజలందరికి గ్యాస్ లభ్యత, అందుబాటు.
5. **ఫైబర్ ఫ్టిక్ గ్రిడ్ :** ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ అనుసంధానం.

## జన్మభూమి మా ఊరు (జెబిఎంవి) కార్యక్రమం:

ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలలో 2014, అక్టోబరు, నవంబరు నెలల్లో జన్మభూమి మా ఊరు (జెబిఎంవి) కార్యక్రమాన్ని చేపట్టింది. జన్మభూమి మా ఊరు మరియు వార్డు కార్యక్రమంలోని ముఖ్యాంశాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. **పించన్లు:** ఆధార్ అనుసంధాన పెంచిన పింఛన్ల పంపిణీ - కొత్త పించన్ల పంపిణీతో కలుపుకొని (ధార్ నమోదు పూర్తయింది.) ఆధార్ సీడింగ్ జరుగుతున్నది.
2. **రోగ్య క్యాంపులు:** ప్రాథమిక రోగ్య పరీక్షలు, రెఫరల్.
3. **వెటర్నరీ క్యాంపులు:** రోగ్య పరీక్షలు, టీకాలు, రెఫరల్.
4. 5 కార్యకలాపాల ద్వారా ప్రజలను చైతన్యపరచడం:
5. సూక్ష్మ ప్రణాళికలో భాగంగా ప్రాధమిక, సామాజిక సాధికారత పరిజ్ఞానం/ నైపుణ్యాభివృద్ధి, పట్టణ మిషన్పై అవగాహన
6. గ్రామవిజన్, జిపి/వార్డు సూక్ష్మ ప్రణాళిక తయారు, సంబంధిత సమాచారం సేకరణ.
7. ఫిర్యాదుల పరిష్కారం - పిటిషన్ల స్వీకరణ/నమోదు, ఆధార్ అనుసంధాన వివరాలు, ఫిర్యాదుల పరిష్కారంపై శాఖవారీ డేటా సేకరణ.

జెబిఎంవి ద్వారా పెరుగుతున్న సామాజిక ఉద్యమం, అభివృద్ధి వాతావరణం ఆదారంగా, జన్మభూమి పట్ల నూతన నిబద్ధతలు, యాజమాన్యత్యాలు, బాధ్యతలు, చర్యలను స్పష్టంగా పేర్కొంటూ సమగ్ర ఏకీకృత అభివృద్ధి విదానాన్ని అమలు

చేసేదుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ పట్టణ ప్రాంతాలకు వర్తించేలా ఈ విధానాన్ని ''స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ దిశగా స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు''గా పిలువడమవుతుంది.

మహాత్మాగాంధి విజన్ ప్రేరణగా, ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్సద్ ఆదర్శ్ గ్రామయోజన, స్వచ్ఛభారత్, పిఎం జన్‌ధన్ యోజన కార్యకలాపాల కలయికతో ఇటీవల జెబిఎంవి కార్యక్రమంలో రూపొందించిన సూక్ష్మ ప్రణాళిక డేటాపై ఈ కార్యక్రమం నిర్మితమవుతుంది. డిమాండు ఆధారిత సేవల బట్వాడా, స్వయం విశ్వాస ప్రక్రియ ద్వారా దీనిని ముందుకు తీసుకుపోవడమవుతుంది. ఫలితాల ఆదారిత విధానాన్ని సమ్మిళితం, సమానత్వం, సాధికారత, సామాజిక న్యాయం, ఒకే మనస్తత్వంగల వ్యక్తులు, సంస్థలు, వ్యవస్థలతో స్వచ్ఛంద వాద సూత్రాలపై రూపొందించడమయింది.

ప్రజల నుండి నూతన లోచనల కోసం ఇపుడు పంపిణీ చేస్తున్న స్మార్ట్ విలేజ్ స్మార్ట్‌వార్డు కార్యక్రమం ముసాయిదా కరపత్రాన్ని భవిష్యత్తులో అందిన అభిప్రాయాలను చేర్చుతూ సవరించడమవుతుంది.

**క్రింది విషయాలపై సూచనలు హ్వానిస్తున్నాము.:**

1. స్మార్ట్ విలేజ్/వార్డు అర్థం - మెరుగైన సేవలబట్వాడా, జిపి/వార్డు స్థాయి కమిటీల ఏర్పాటు, పటిష్టత, ఉత్తమ పద్ధతుల వర్తింపు, పంచుకోవడం, ఉత్తమ టెక్నాలజీ, నవీకరణ, పరిజ్ఞానం, వాస్తవిక పాఠశాలలు వంటి వాటిపై ఉండవచ్చును.

2. వాలంటీర్లు ఉండాలనుకుంటున్నాము (స్థానికులు, దేశంలోపల వెలుపల వివిధ ప్రాంతాలకు వెళ్ళిన స్థానికులు) - వారు ఏపాత్రలు పోషించాలి; వారిని ఏపేరుతో పిలవాలి; కార్యక్రమం కోసం వారు వ్యయాన్ని/వనరులను భరిస్తారా.

3. స్వచ్ఛ జిపి/వార్డు అర్థం - కార్యకలాపాలు, సూచికలు ఏమిటి

4. తమ స్థాయిలో సమస్యలను తెలుసుకొని వివిధ విషయాలకు పరిష్కారాన్ని, అర్థాన్ని కనుగొనేందుకు గ్రామ, జిపి/వార్డు సమాజాన్ని ఎలా చైతన్యపరచాలి.

5. వివిధ మిషన్లకు జి.పి/వార్డులు /మండలాలు/పట్టణ సంస్థలను ఏవిదంగా అనుసంధానం చేయాలి - ప్రాథమిక రంగం, నైపుణ్య అభివృద్ధి, సామాజిక మరియు సాధికారత, పట్టణ మరియు పరిశ్రమ (అసంఘటిత రంగం)

## ౭. స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కోసం ప్రభుత్వ విజన్ – భాగస్వాముల ద్వారా ప్రేరేపించబడే సామాజిక చర్య:

జన్మభూమి - మా ఊరు పొడిగింపుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నిబద్ధతను వేగంగా నెరవేర్చుకోవడం కోసం గట్టి సమర్థతతో స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధన నిమిత్తం ప్రజల జీవన ప్రమాణాలు, భాగస్వామ్యాలను మెరుగుపరిచేందుకు గ్రామ/వార్డు స్థాయిలో సమర్థ సమ్మేళనానికి అధికారాన్ని, ప్రాధికారాన్ని బదలాయిస్తూ పాలన వికేంద్రీకరణకు స్మార్ట్ విలేజ్ స్మార్ట్‌వార్డు కార్యక్రమాన్ని చేపట్టాలని ఉద్దేశిస్తున్నది.

కేవలం స్మార్ట్ నగరాలు మాత్రమే కాదు స్మార్ట్ పట్టణాలు, స్మార్ట్ గ్రామాలను కూడా తయారు చేసి తద్వారా స్మార్ట్ నిర్ణయాలు తీసుకుంటూ స్మార్ట్ సిబ్బంది సహాయంతో స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తూ స్మార్ట్ రాష్ట్రాన్ని రూపొందించాలనేది నా విజన్ అని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొంటున్నారు.

స్మార్ట్ విలేజ్‌లను నిర్మించాలనే ప్రధాన మంత్రిగారి పిలుపుకు అనుగుణంగా సమాజంలోని బడుగు, బలహీన వర్గాలపై ప్రత్యేక దృష్టితో ఏదేని గ్రామం/వార్డును భాగస్వాములుగా ఉండాలని, అభివృద్ధి ప్రక్రియకు చేయూతనిస్తూ పిల్లలు, మహిళలు, అన్ని సమాజాలలో నూతన శక్తి సామర్థ్యాలు కల్పించాలని చలనచిత్ర నటులు, డైరెక్టర్లు, నిర్మాతలు ఎన్ఆర్ఐలు, కార్పోరేట్ సంస్థలు, మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఏలు, జడ్‌పిటిసీలు, ఎంపిటీసీలు, మేయర్లు, ఎన్‌జీఓలు మున్నగువారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

అన్ని 16383 గ్రామపంచాయతీలు /వార్డులకు అట్టి భాగస్వామ్యాలు కల్పించి మొత్తం రాష్ట్రాన్ని ‘‘స్మార్ట్ ంధ్రప్రదేశ్’’ గా మార్చాలనేది ఉద్దేశ్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత మిషన్లు, గ్రిడ్లు, కార్యకలాపాలు, కార్యక్రమాలు, ఫథకాలు ఆధారంగా, స్మార్ట్ సేవల బట్వాడా, చేయడం, స్మార్ట్ టెక్నాలజీలు, యంత్రాంగాలు, స్మార్ట్ సంస్థలు, స్మార్ట్ సర్వీసు, లభ్యంగా వున్న వనరుల గరిష్ట వినియోగం, సమీకరణాలకు తోడ్పడాలని ఈ విధానం ఉద్దేశిస్తున్నది తద్వారా, శీఘ్ర, మరింత సమ్మిళిత వృద్ధి సాధించవచ్చు.

‘స్మార్ట్’ భావనలో భవిష్యత్తు, ముందుచూపు, ఉత్తమ పద్ధతుల అభ్యాసన చేరివుంటుంది. ఇది ఒక వ్యక్తి, సమాజం, గ్రామపంచాయతి/వార్డు, నగరం, లేదా దేశం కావచ్చు. ఇది నిరంతర ప్రక్రియ. ఆధునిక పరిజ్ఞానంతో మెరుగైన పరికరాలతో ఉత్తమ ప్రక్రియలు చేపట్టవచ్చును స్మార్ట్‌గా ఉండడం అంటే లోచనలను కార్యరూపంలోకి తెస్తూ తాజా విజ్ఞానాన్ని పొందడం. ఏదేని ఆలోచన ఆలోచనగానే ఉండడం కంటే వచ్చిన ఆలోచనను కార్యరూపంలోకి తేవడం ముఖ్యం.

స్మార్ట్ విలేజ్ - స్మార్ట్ వార్డు సమాజంలోని అన్ని వర్గాలలో సుస్థిర, సమ్మిళిత వృద్ధి చూపుతుంది. అత్యంత జీవన ప్రమాణాలను అందిస్తుంద. దిగువ మానవ/సామాజిక/ఆర్థిక/ పర్యావరణం అభివృద్ధి, పరిపాలన సూచికలలో గ్రామం/వార్డు నైపుణ్యంతో ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుంది.

1. ప్రతి కుటుంబానికి అనేక జీవనోపాధి అవకాశాలు మరియు/లేదా సూక్ష్మ సంస్థలు ఉన్నాయి.
2. అందరికీ గృహం - మరుగుదొడ్ల, రక్షిత త్రాగునీరు, విద్యుత్‌తో

3. బహిరంగ విసర్జన లేకుండా ఉండడం

4. 100 శాతం సంస్థాగత ప్రసవాలు

5. ప్రసూతి మరణాలు లేకుండా ఉండడం

6. పుట్టిన సంవత్సరంలోపల శిశు మరణాలు లేకుండా ఉండడం

7. పౌష్టికాహారలోపాన్ని నివారించడం (5 సంవత్సరాలలోపు పిల్లలకు)

8. నైపుణ్య అభివృద్ధి సామర్ధ్యంతో 12వ తరగతి వరకు బాలబాలికలు ఎవరూ బడిమానివేయకుండా చూడడం.

9. ఆడ శిశువుల వివాహాలు జరగకుండా చూడడం (18 సంవత్సరాలలోపు)

10. అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, జిపి భవనం/వార్డులో మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ అందుబాటులో ఉంచడం.

11. 2/3 హాజరుతో సంవత్సరంలో 4 సార్లు గ్రామసభ/వార్డు సభ నిర్వహణ

12. ప్రతి గ్రామ కుటుంబానికి నిర్వహణ బ్యాంకు అకౌంట్/పిఎం జన్‌ధన్ బ్యాంకు అకౌంట్ ఉండడం

13. ప్రతిక్షేత్రానికి భూసార కార్డులు, పశుగణం, చెట్లు మున్నగువాటిలో వైవిద్యం

14. జిపి/వార్డుకు ప్రజాభాగస్వామ్యంతో రూపొందించిన బృహత్తర అభివృద్ధి ప్రణాళిక

15. భౌగోళిక సరిహద్దులలో పచ్చిని చెట్లు ఉండడం

16. నిర్వహణ నీటి సంరక్షణ, నిల్వకట్టడాలు ఉండడం

17. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఉండడం

18. నిర్వహణ గ్రామ సమాచార కేంద్రం, గ్రామ కంప్యూటరు ల్యాబ్, మీ-సేవ కేంద్రం ఉండడం

19. టెలికాం/ఇంటర్నెట్ అనుసంధానం ఉండడం

20. నిర్వహణ ఘన/ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ ఉండడం

స్మార్ట్ విలేజ్/వార్డు హోదాను పొందేందుకు స్వయం సమృద్ధి కలిగి స్మార్ట్ సిబ్బంది మద్దతుతో స్మార్ట్ టెక్నాలజి వినియోగిస్తూ నిర్ణయాలు తీసుకొనేందుకు వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా సమాజానికి సాధికారం ఇవ్వడమవుతుంది. ప్రక్రియ వేగవంతానికివీలుగా నూతన ఆలోచనలు, టెక్నాలజి, వనరులు, మంచి విధానాల సమాచార వ్యాప్తిని చేసేలా భాగస్వాములను ప్రోత్సహించాలి. చివరిమైలు వరకు చేరి బడుగు, బలహీన వర్గాలకు అందేలా సమాజం సర్వీసు ప్రొవైడర్ల మధ్య వారు అనుసంధానంగా ఉంటారు.

ఐదు సంవత్సరాలలో మూలాధారం, మోదిత మైలురాళ్లకుగాను పై జాబితాలోని సూచికలపై స్మార్ట్ విలేజ్/వార్డు సాఫల్యతను మదింపు చేయడమవుతుంది. సాఫల్యతను మదింపుచేసి వ్యత్యాసాలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు/వ్యూహాలు సవరించి భాగస్వాములు, సర్వీసు ప్రొవైడర్ల మద్ధతుతో వార్షికంగా సామాజిక ఆడిట్‌ను నిర్వహించడమవుతుంది. ఏదేని గ్రామం/వార్డు కీలక సూచికలను సాధించినట్లయితే, ''స్మార్ట్‌విలేజ్/వార్డు''గా స్వయంగా ప్రకటించుకోవాలి. గ్రామ పంచాయతి/వార్డు కార్యాలయంలోని బహిరంగ/ప్రవేశ ప్రదేశంలో నెలకొల్పిన గ్రామ/వార్డు సమాచార బోర్డుపై ప్రదర్శించాలి.

**అప్రోచ్‌లు:**

స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమం తన ఉద్దేశాలు సాధనకు దిగువ విధానాన్ని అనుసరించాలి.

- భాగస్వామ్య స్థానిక స్థాయి అభివృద్ధికోసం సమాజాన్ని సమీకరించడం, నియమించడం.
- ప్రజల కాంక్షలు, స్థానిక సామర్థ్యాన్నిబట్టి సమగ్రాభివృద్ధి సాధనకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రయివేటు, స్వచ్ఛంద కార్యకలాపాలను కలపడం.
- ఈ కార్యంలో చేరాలనుకునే భాగస్వాముల నాయకత్వాన్ని సామర్థ్యాన్ని, నిబద్ధతను, శక్తిని అంచనావేయడం.
- స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, విద్య, పరిశోధన సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం.
- జీవన వలయ అప్రోచ్‌పై శ్రద్ధచూపడం
- ఫలితాలు, సుస్థిరతపై దృష్టి పెట్టడం
- అన్నిటికిమించి స్వయం అభివృద్ధికోసం భాగస్వాములతో జిపి/వార్డు భాగస్వామ్య విధానం.

**స్మార్ట్ విలేజ్ కోసం వృద్ధి వ్యూహం:**

- పెట్టుబడి పరిస్థితి, స్వంత వృత్తి రక్షణ, గ్రామవారసత్వాన్ని పరిగణనలోకి తీసుకుంటూ గ్రామాన్ని స్వయం సమృద్ధిగల గ్రామంగా చేసేందుకు వృద్ధి వ్యూహాలను రూపొందించడం.

- ఏదేని గ్రామం పర్యాటక కేంద్రం అయినట్లయితే, రెస్టారెంట్లు, హోటల్లు, క్యాబ్స్ లేదా బస్సులు వంటి రవాణా సేవలలో గైడ్లుగా వ్యవహరించేందుకు వృత్తి శిక్షణ, రెస్టారెంట్లలో లేదా కిరాణ షాపులలో చెఫ్‌లుగా పనిచేయడం, గ్రామాలలో తయారైన విశిష్ట ఉత్పత్తులను విక్రయించడం, మొబైల్ వ్యానులో ఫార్మసీలు, ఆసుపత్రి సేవలు వంటి వాటి నిమిత్తం వృద్ధి వ్యూహాలు రచించాలి.

* ఈ సేవలను అందించడంలో నివాసితులకు శిక్షణ ఇవ్వవచ్చును. రుణ ఏజెన్సీలను, సూక్ష్మ ర్థిక సంస్థలను లేదా ఎన్‌జిఓలను ఆశ్రయించవచ్చును.

**స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమంలో వ్యూహాలు:**

* మండల/స్థానిక సంస్థ స్థాయిలో స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమ అంశాలు మరియు కార్యకలాపాలు ప్రదేశానికి ప్రదేశానికి భిన్నంగా ఉంటాయి. అయితే, 7 మిషన్లు, 5 కార్యకలాపాలు, 5 గ్రిడ్లకు, ప్రభుత్వ విధానాలకు, అభివృద్ధి పథకాలకు అనుగుణంగా మెరుగైన వ్యూహాలను పాటిస్తూ సమాజానికి మద్ధతు ఇవ్వడంలో భాగస్వాములు ప్రేరణ పాత్ర పోషించాలి.

1. **మిషన్ ఆధారిత అప్రోచ్:** రాష్ట్ర ర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధికి మరియు అంతర్ శాఖీయ సమన్వయం, సమ్మేళనానికి కీలకమైన కార్యకలాపాలు/ప్రాజెక్టులపై దృష్టితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిషన్ ఆధారిత అప్రోచ్‌ను పాటించి 7 మిషన్లను ఏర్పాటు చేసింది. 7 మిషన్లు ఏవంటే ప్రాధమిక రంగ మిషన్, సామాజిక సాధికార మిషన్, పరిశ్రమ రంగ మిషన్, మౌలిక సదుపాయాల మిషన్, పట్టణాభివృద్ధి మిషన్, సేవారంగ మిషన్, విజ్ఞాన నైపుణ్య అభివృద్ధి మిషన్. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాల సాధనలో స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమం ఈ మిషన్లను సమ్మేళనం చేస్తుంది.

2. నాణ్యమైన సేవల డిమాండు, బట్వాడా, అందుబాటు, వినియోగానికి వ్యక్తిగత, బృంద, సంస్థాగత స్థాయిలో సామర్థ్య అభివృద్ధి, సాధికారత తోడ్పడుతుంది. క్రమబద్ధ ప్రమాణాలు, తేడాలను గుర్తించడం, డేటా విశ్లేషణ, పర్యవేక్షణను మెరుగుపరచడం, సాంకేతిక పారిశ్రామిక నైపుణ్యాలు పెంచడం, గ్రామ/సమాజ అభివృద్ధికి అనువైన సామాజిక నిబంధనలు, ప్రవర్తనలను ప్రోత్సహించడం ఇందులో చేరివున్నాయి.

3. **సామాజిక, ప్రవర్తన మార్పు:** సమాజం, వ్యక్తిగత స్థాయిలో సామాజిక మరియు ప్రవర్తన మార్పుకు –

    * సానుకూల సామాజిక నిబంధనలను గుర్తించడం, ప్రోత్సహించడం, పటిష్టపరచడం ప్రభావవంతమైన అభివృద్ధికి ఆటంకాలను నివారించడం.
    * విజ్ఞానాన్ని సృష్టించి పంచుకోవడం, కీలక స్టేక్‌హోల్డర్లకోసం ఉద్దేశిత మార్పుకు అనుగుణంగా సానుకూల అభిరుచులకు మద్దతివ్వడం.
    * మానవహక్కుల సాధనకు సానుకూల ప్రవర్తన, విధానాల అభివృద్ధి.
    * గట్టి స్వరం మరింత ప్రభావం ఉండేందుకు బడుగు వర్గాలు, మహిళలు, పిల్లల హక్కులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులకు సాధికారత.

సామాజిక సేవల పరంగా హక్కులకోసం పెరుగుతున్న డిమాండు

4. **సుపరిపాలన:** గ్రామీణ, పట్టణ స్థానిక స్వపరిపాలన నుండి క్రిందిస్థాయి ప్రణాళికల ఆధారంగా జిల్లా ఉపజిల్లా స్థాయిలో ఎన్నికైన ప్రభుత్వాలు వికేంద్రీకృత జిల్లా ప్రణాళిక రూపకల్పనకు మార్గదర్శకం చూపి పర్యవేక్షించాలని భారత రాజ్యాంగ 73వ, 74వ సవరణలు నిబంధిస్తున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలకు జిల్లా కార్యక్రమ అమలు

ప్రణాళికలు (పిఐపిలు) ఉన్నాయి. ప్రధాన కార్యక్రమాలకు ఇవి అంతిమ ప్రణాళిక, బడ్జెట్ సాధనంగా ఉంటాయి. పంచాయతీరాజ్ పట్టణ స్థానిక సంస్థలలో వివిధ సూక్ష్మ ప్రణాళిక ప్రక్రియలు రూపొందించాలనేది ఉద్దేశం. దీనివల్ల రంగంవారీ ప్రణాళికలు, అలైన్‌మెంట్ మధ్య, ప్రాజెక్టు అమలు ప్రణాళికలు, వికేంద్రీకృత జిల్లా ప్రణాళికల మధ్య సమ్మేళనానికి వీలవుతుంది. ఇందు నిమిత్తం సంబంధిత సంస్థలను పటిష్టపరచాల్సి ఉంది. .

5. **భాగస్వామ్యం, అనుబంధాలు:** ఈ కార్యక్రమంలో విస్తృతంగా భాగస్వామ్యాలు (వ్రాత ఒప్పందం ద్వారా మరియు ఇందులో వనరుల మార్పు ఉండవచ్చు) సహకార సంబంధాలు (ప్రత్యేక ఒప్పందం అధారంగా మరియు వనరుల బదిలీ లేకుండా) ఉంటాయి. ఐదు అంశాలు - సామాజిక, మానవ, పర్యావరణం, ఆర్థిక, పరిపాలన క్రింద ఫలితాల సాధనకు మద్దతుగా భాగస్వాములు, వనరు సంస్థలు, పౌర సమాజ సంస్థలు, విద్యా వేత్తలు, మీడియా వంటి వాటిలో అట్టి భాగస్వామ్యాలు ఏర్పాటవుతాయి.

6. **టెక్నాలజి, కమ్యూనికేషన్ & నవీకరణ:** ''స్మార్ట్ విలేజ్/వార్డు'' హోదాను పొందేందుకు స్మార్ట్ టెక్నాలజీలు, కమ్యూనికేషన్, నవీకరణాలను ఉపయోగిస్తూ స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా సమాజానికి అధికారమివ్వడమవుతుంది. కార్యక్రమ ఉద్దేశాలను తెలుసుకొని వాటి సాధనను వేగిరపరిచేందుకు నూతన లోచనలు, టెక్నాలజీలు, వనరులు, ప్రపంచ స్థానిక ఉత్తమ విధానాల సమాచారం ప్రచారం చేయాలని భాగస్వాములను ప్రోత్సహించాలి.

7. **ఉత్తమ విధానాలు & విజ్ఞాన నిర్వహణ:** నవీకరణాలు, కొత్త లోచనలు, స్వయం నిర్వహణ ఉత్తమ విధానాలను ప్రవేశపెట్టడం ఈ కార్యక్రమంలో కీలకాంశం అలాగే ముఖ్యమైన వ్యూహం, సమాజం, భాగస్వాములు, ప్రభుత్వం, ఇతర పాల్గొనేవారి సామర్థ్యాలు, పద్ధతులను పటిష్టపరచడంపై కీలక కార్యక్రమ వ్యూహంగా విజ్ఞాన నిర్వహణ దృష్టిసారిస్తుంది. ఫలితంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా మదింపు చేయవచ్చు. విధాన రూపకల్పనకు, రెప్లికేషన్ లేదా పెరుగుదలకు ఇది గట్టి రుజువును రూపొందిస్తుంది. కార్యక్రమ ఫలితాల మూల్యాంకనంలో పాల్గొనే స్టేక్ హోల్డర్లందరు ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి.

8. **సామాజిక సంరక్షణ & సామాజిక సమ్మిళితం:** హరణం, విచక్షణ, మినహాయింపు, సామాజిక - మత బృందాలు, లింగ మరియు గ్రామీణం - పట్టణ మధ్య వ్యత్యాసాలు బడుగు వర్గాలు, ఇతరుల మధ్య తేడాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని పేర్కొనడం జరిగింది. సామాజిక రక్షణ, సామాజిక సమ్మిళితం రెండు కార్యక్రమ కటకాలు మరియు కీలక వ్యూహాలు, సమాచారం, ప్రభుత్వ సేవలు, సంస్థలలో స్వేచ్ఛగా ప్రవేశాలు పొందడంకోసం కులం, లింగం, లేదా ఇతర అంశంతో సంబంధం లేకుండా ప్రజలందరు ప్రాథమిక హక్కులు పొందాలనేది దీని ఉద్దేశం. స్వరం, ఏజెన్సీ, సాధికారత లేమిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. బడుగువర్గాలు తమ అవసరాలు తెలుసుకొని తమ హక్కులను క్లెయించేయగలిగే మార్గాలను ఇవి ప్రభావితం చేయగలవు.

## ౩. భాగస్వాములు – సామాజిక చర్యలకోసం ప్రేరణ:

స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కార్యక్రమ లక్ష్యాల సాధనకు వీలుగా జీపిలు/వార్డులలోని కుటుంబాలు తమ జీవన స్థితిగతుల మెరుగుదల కోసం నాయకత్వానికి, నిరంతర అభివృద్ధి, పురోగతికి చేయూతను ఇవ్వాలి.

ఆప్రాంతం ఆధారంగా ఆరోగ్యం, పౌష్టికాహారం, పారిశుధ్యం, కాఫీ అభివృద్ధి వంటి రంగాల (ప్రాతిపదిక, వస్తువు) ఆధారంగా భాగస్వామ్యం ఉండవచ్చు.

ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు/ఎన్ఆర్ఐలు/ఎన్ఆర్విలు (నివాసేతర గ్రామస్థులు)/ఎన్‌జిఓలు/ప్రముఖులు, అధికార్లు అంటే ఐఎఎస్/ఐపిఎస్/ఐఎఫ్ఎస్ మరియు రాష్ట్ర గ్రూపు-1 అధికార్లు భాగస్వాములుగా ఉంటారు. వీరు ఉత్ప్రేరంగా ఉంటూ స్థానిక అభివృద్ధి ప్రక్రియకు స్వచ్ఛందంగా తోడ్పడతారు. -1.

సమాజంలోని అణగారిన, బడుగు వర్గాలపై ప్రత్యేక దృష్టితో ప్రభుత్వ వివిధ రంగ అంశాలను ఏకీకృతం చేస్తూ సమాజాలకు ముఖ్యంగా మహిళలు, యువత మరియు పిల్లలకు సాధికారమిస్తూ భాగస్వాములు అభివృద్ధి ప్రక్రియకు మద్దతిస్తారు.

రాష్ట్రంలో 12918 గ్రామపంచాయతీలు, 3465 మునిసిపలు వార్డులు ఉన్నాయి. జిల్లా వారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

**మండలాలు, జిపిలు, మునిసిపాలిటీలు, వార్డుల సంఖ్యపై జిల్లా వారీ సమాచారం**

| Sl. No. | District | No. of Mandals | No. of GPS | No. of Municipalities | No. of Wards |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళము | 38 | 1099 | 6 | 147 |
| 2 | విజయనగరము | 34 | 921 | 5 | 149 |
| 3 | విశాఖపట్నము | 43 | 925 | 6 | 194 |
| 4 | తూర్పు గోదావరి | 64 | 1069 | 12 | 364 |
| 5 | పశ్చిమ గోదావరి | 48 | 908 | 9 | 289 |
| 6 | కృష్ణా | 50 | 970 | 9 | 277 |
| 7 | గుంటూరు | 57 | 1011 | 13 | 433 |
| 8 | ప్రకాశం | 56 | 1030 | 8 | 225 |
| 9 | శ్రీయస్.పి.యస్.ఆర్ నెల్లూరు | 46 | 940 | 7 | 218 |
| 10 | వై.యస్.ఆర్ కడప | 51 | 790 | 9 | 256 |
| 11 | కర్నూలు | 54 | 889 | 9 | 271 |
| 12 | అనంతపురము | 63 | 1003 | 12 | 373 |
| 13 | గచిత్తూరు | 66 | 1363 | 8 | 269 |
|  | మొత్తం | 670 | 12918 | 113 | 3465 |

6 నెలలు - 1 సంవత్సర కాలానికి గ్రామాలలో భాగస్వామ్యాలను రూపొందించడమవుతుంది. ఆప్రాంత జనాభా, వెనుకబాటుతనం ఆ ధారంగా ప్రాధాన్యత ఉంటుంది.

| క్రమ సంఖ్య | వర్గీకరణ | గ్రామపంచాయతి జనాభా | | మొత్తం జిపిలు | వార్డు | మొత్తం వార్డులు |
|---|---|---|---|---|---|---|
| | | మైదాన ప్రాంతాలు | ఎస్‌సి/ఎస్టీ/సుదూర/ మారుమూల | | | |
| 1 | చిన్నవి | 5000 వరకు | 1000 వరకు | 11597 | 5,000 వరకు | 2803 |
| 2 | మధ్య తరహావి | 10,000 వరకు | 5000 వరకు | 1013 | 10,000 వరకు | 455 |
| 3 | పెద్దవి | 10,000 వరకు | 10,000 వరకు | 308 | 10,000 పైగా | 207 |

పై వరుస సంఖ్య 1లోని చిన్నవాటికి వ్యక్తులు, దాతలు, అధికార్లు మున్నగువారు ప్రాధాన్యత ఇవ్వవచ్చును.

పై వరుస సంఖ్య 2 లోని పెద్దవాటిని ప్రజా ప్రతినిధులు ఎంపిలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు మున్నగువారు తీసుకోవచ్చును.

పై వరుస సంఖ్య 3 లోని అత్యంత పెద్ద వాటికి నవరుల అభివృద్ధి అవసరం. అందువల్ల, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, ఉన్నత జనాభా సమ్మేళనం.

ప్రత్యేక పోర్టల్ ద్వారా జిల్లాస్థాయి కమిటి భాగస్వామ్యాలను సమన్వయం, ఖరారు చేసి ప్రచురిస్తుంది. వారిలో లీడ్ పార్టనర్‌గా గుర్తిస్తూ ఏదేని నిర్దిష్ట ప్రాంతంలో భాగస్వాముల బృందాన్ని జిల్లా పర్యవేక్షణ కమిటి అంగీకరించవచ్చును.

పోర్టల్: దత్తత కోసం జిపిలు/వార్డులు లేదా రంగాల జాబితాను రూపొందుతున్న పబ్లిక్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచాలి. ఇతర ప్రాంతాలలో రెప్లికేషన్, పర్యవేక్షణ వంటి వాటికోసం ఎంపిక, ప్రతిపాదిత దత్తత, వార్తలు అభిప్రాయాలు పంచుకోవడం, మంచి పద్ధతులు, వినూత్న టెక్నాలజీలకు ఈ పోర్టల్ వేదికగా ఉంటుంది..

సాధారణంగా, సుమారు 6 నెలల కాలంలో పూర్తి వర్తింపుకోసం వేదికను ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని తక్కువ పురోగతి మండలాలకు, గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### స్మార్ట్ విలేజ్ స్మార్ట్ వార్డు కార్యక్రమంలో భాగస్వాముల పాత్ర:

భాగస్వాములు నాయకత్వాన్ని అందిస్తారు. సామర్థ్యాల మెరుగుదల, అభివృద్ధి, స్వయం నిర్వహణ నైపుణ్యాలు, పారిశ్రామిక కార్యకలాపాలు వంటి వాటికి తోడ్పడతారు. కొన్ని పాత్రలను దిగువ ఇవ్వడమైనది-

1. వర్తించే విధంగా గ్రామం మరియు గ్రామపంచాయతి, వార్డు, నగర పంచాయతీలకు సంబంధించి సమిష్టి విజన్ ప్రక్రియలో పాల్గొనడం.
2. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలు, సంస్థలతో మమేకం కావడం.
3. వర్తించే విధంగా అవసరమైన అదనపు నిధులను సమీకరించడం; గ్రామ పంచాయతి/వార్డు/వార్డుల సమూహం/ప్రాతిపదిక రంగాల ప్రభావవంతమైన అభివృద్ధికి తగిన సాంకేతిక మద్దతు అందించడం, నూతన, మంచి పద్ధతులను ప్రోత్సహించడం.

4. ఆమోదిత అభివృద్ధి ప్రణాళికల అమలుకు వీలుకల్పించడం; కాల వ్యవధిని అనుసరించేలా చూడడం.

5. సమ్మిళిత వృద్ధికి తోడ్పడడం; కీలక ఫలితాల అంశాల సాధనను వేగవంతం చేయడం.

6. కొత్త ఆలోచనలు/నవీకరణాలు/టెక్నాలజీలు తేవడం; గ్రామపంచాయతీ/ వార్డులు/ప్రాతిపదిక రంగాలలో సామాజిక సమీకరణను, ప్రభావ అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతిక నిపుణులు/సదుపాయ కర్తల బృందాన్ని ఏర్పాటు చేయడం.

| భాగస్వాములు చేయాల్సినవి | భాగస్వాములు చేయకూడనివి |
|---|---|
| • మీరు ఎవరు, ఏమిటి అనే విషయాన్ని స్పష్టంగా వివరించడం<br>• ప్రాంత పరిజ్ఞాన గ్రామీణ పర్యావరణ పరిస్థితుల ద్వారా అన్వేషణ సాగించడం<br>• గ్రామం/వార్డు యొక్క గత, ప్రస్తుత స్థితిని తెలుసుకోవడం<br>• కమ్యూనిటీ సభ్యులు చెప్పేది ఎక్కువగా వినడం, స్థానిక ప్రక్రియల గురించి బాగా తెలుసుకోవడం<br>• ప్రజలందరినీ గౌరవంగా, మర్యాదతో చూడాలి. జెండర్, కల్చర్, మతపరమైన పద్ధతులకు గౌరవం, సున్నితత్వం ప్రదర్శించాలి<br>• భాగస్వాములు చేయాల్సినవి<br>• పనులను వైవిధ్యంగా చేసే సదుపాయం కలిగించడానికి లభ్యంగా ఉన్న టాలెంట్, పరిజ్ఞానాన్ని అవలంబించడం<br>• ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడం, విశ్వాసయోగ్యత లేని, నిజాయితీలేని ప్రవర్తనను సత్వరమే పరిష్కరించడం<br>• భాగస్వామ్య, సమ్మిళిత, సాధికార, పర్యావరణ సామాజికంగా మోదయోగ్యమైన, స్వావలంబన, స్వయం పోషక ప్రక్రియ, మధ్య వర్తిత్వాలను అవలంబించడం<br>• పని నాణ్యత కోసం ఉన్నత ప్రమాణాలను ఏర్పాటు చేయడం; పని నాణ్యతను పర్యవేక్షించి, నిర్వహించడం; పనులను క్రమపద్ధతిలో నిర్వహించడం, ఏర్పాటు చేసిన లక్ష్యాలు/ ఉద్దేశాలను సాధించడం<br>• ఉత్సాహంతో వశ్యక లక్ష్యాలను టాకిల్ చేయడం; జవాబుదారీ వ్యవస్థను రూపొందించి, అనుసరించడం;<br>• ఒక వేదికపై కూర్చుని, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం | • స్థానిక ప్రజల పనితీరు పరిజ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలను ఉపేక్షించకూడదు.<br>• స్టీరియో విధానంగా ఉండకూడదు<br>• ప్రక్రియను హడావిడిగా చేయకపోవడం<br>• వారి అభిప్రాయాలు, పద్ధతులు, స్థానిక విశ్వాసాలను విమర్శించడం, వెక్కిరించడం చేయకూడదు<br>• ఎవరినీ జ్ఞాపించకూడదు<br>• అధికారాన్ని ప్రదర్శించకూడదు<br>• భయపెట్టకూడదు<br>• ప్రొసీడింగులను శాసించకూడదు<br>• బహుమానం తీసుకోకూడదు |

## సెక్టరు ఆధారిత భాగస్వామ్యాలు:

సెక్టరు అభివృద్ధిని ఎంపిక చేయడంలో కొన్ని ఎన్‌జిఓలు/కార్పొరేట్లు/వ్యక్తులకు ప్రావీణ్యం ఉన్నందున, ఈ సంస్థలు వారి నిపుణత రంగంలో అనేక జిపిలు/వార్డులతో భాగస్వామి కావచ్చునని ప్రతిపాదించడమయింది.

1. మారుమూల, గిరిజన ప్రాంతాలు, మౌలిక సదుపాయాలు, సర్వీసు డెలివరీ అభివృద్ధిని చేపట్టడంకోసం ఎస్‌సి/ఎస్‌టి జనాభాతో కూడుకున్న మారుమూల, సుదూర ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వడమయింది.
2. **విద్య:** త్రాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం, బ్లాక్ బోర్డులు, తరగతిగదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఆట స్థలాలు, జిమ్స్ మున్నగునవి.
3. **పారిశుధ్యం:** చెత్త డబ్బాలు, చెత్త తరలింపు వాహనాలు, వ్యక్తిగత, బహిరంగ మరుగుదొడ్ల ఏర్పాటు చేయడం, పారిశుధ్య సిబ్బందిని సమకూర్చడం, పారిశుధ్య కార్మికులకు సామాజిక భద్రతను అందించడం ద్వారా పారిశుధ్యం.
4. **ఇంధనం:** వీధిదీపాలు, ఎల్ఇడి లైట్లు, సోలార్ పబ్లిక్/స్ట్రీట్ లైట్స్, సోలార్ లాంతర్లు, సోలార్ కుక్కర్లు టార్చ్‌లైట్లు మున్నగునవి.
5. **రోగ్యం:** పిహెచ్‌సిలు, ఏరియా సుపత్రులకు మౌలిక సదుపాయాలు, ఎంర్ఐ స్కానింగ్ యంత్రాలు మున్నగువంటి అధిక మూలధన సామాగ్రిని విస్తృతంగా సమకూర్చడం.
6. **పౌష్టికాహారం:** మన ప్రస్తుత భవిష్యత్ తరాల అభ్యసన ఫలితాలు, వయోజన వయస్సు సామర్థ్యాలను ప్రభావితం చేసే భౌతిక, విజ్ఞాన అభివృద్ధిని కట్టుదిట్టం చేయడంకోసం కౌమార బాలికలతో సహా చిన్న పిల్లలు, గర్భిణీలలో పౌష్టికాహారం, ప్రత్యేకంగా మైక్రోన్యూట్రియంట్ పౌష్టికాహారాన్ని పెంపొందిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలను పటిష్టపరచడం ద్వారా మరియు గృహ సంరక్షణను పెంపొందించడంలో కమ్యూనిటీలను నిమగ్నం చేయడం ద్వారా దీనిని చేయవచ్చు.
7. **థీమాటిక్ టెక్నికల్ గైడెన్స్/నిపుణుల అభిప్రాయాలను అందించడం:** ఈ అనుసరణ విధానంలో స్వయం సహాయక బృందాలు, టెక్నాలజీ, విష్కరణల లాబ్, నైపుణ్యాలు, పరిజ్ఞానం, గ్రామీణ విద్యా కమిటీ, ఆరోగ్య, పౌష్టికాహారం, పారిశుధ్య కమిటీ, జె.బి.ఎం. కమిటీ మున్నగు వంటి గ్రామస్థాయిలోని వివిధ కమిటీల అభివృద్ధిని వేగవంతం చేయటానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలలో ఎంపిక చేసిన క్షేత్ర/రంగంలో పెద్ద కార్పొరేట్‌ల బలాల వినియోగాన్ని సాంకేతిక బృందాలను అభివృద్ధి పరిచే రూపంలో రూపొందించవచ్చు.

## 4. కార్యక్రమ అంశాలు సూచించిన కార్యకలాపాలు:

స్మార్ట్ సర్వీస్ డెలివరీలు, స్మార్ట్ టెక్నాలజీలు మరియు యంత్రాంగాలు స్మార్ట్ సంస్థలు, స్మార్ట్ సర్వీస్ చైన్స్, లభ్యంగా ఉన్న వనరుల గరిష్ట వినియోగం, సమీకరణను రూపొందించడానికి తోడ్పడాలని స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డ్ కార్యక్రమం ప్రతిపాదిస్తున్నది. ఈ సమగ్ర ప్రాధాన్యతల ప్రణాళిక, అనుక్రమ అమలు, భాగస్వామ్య ప్రణాళిక, మదింపు అభివృద్ధి ఫలితాలకు దారి తీయొచ్చు. సంసద్ ఆదర్శ గ్రామ యోజనలో సూచించిన సమగ్ర ప్రాధాన్యతల జాబితా క్రింది విధంగా ఉంది. అయితే స్థానిక డిమాండ్లు, కాంక్షలు, సామాజిక, ఆర్థిక, భౌతిక మానవ పెట్టుబడుల లభ్యత ప్రకారం కార్యకలాపాలను ఎంపిక చేసుకునే భాగస్వామి(లు) అభీష్టంపై ఇది ఆధార పడుతుంది.




### వ్యక్తిగత అభివృద్ధి, మానవ అభివృద్ధి

1. ఆరోగ్యకర ప్రవర్తన, పద్ధతులను నేర్పించడం
2. సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవం కలిగించడం
3. స్వచ్ఛంద వాదం: భారత నిర్మాణ వాలంటీర్ల వంటి స్వచ్ఛంద వాదం పెంపొందించడానికి కార్యకలాపాలు.
4. బహిరంగ శుద్ధి, స్వచ్ఛ జిపి/వార్డులు, స్వచ్ఛ ఎపి (యు.ని.సె.ఫ్ సహకారం)
5. హాని ప్రవర్తనను తగ్గించడం - మద్యం సేవించడం, పొగత్రాగడం, మత్తు పదార్థాల వాడకం.
6. ప్రవర్తన మార్పులు

### సామాజిక అభివృద్ధి

7. ఆరోగ్య కార్డు, వైద్య పరీక్షతో కూడిన ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను అందరికి కల్పించడం.
8. పూర్తి వ్యాధి నిరోధక టీకాలు
9. సమతుల్య లింగ నిష్పత్తి
10. 100 శాతం సంస్థాగత ప్రసవాలు
11. స్టంటెడ్ వృద్ధి (యునిసెఫ్ సహకారం)
12. పౌష్టికాహార స్థాయిని మెరుగుపరచడం. పిల్లలు, కౌమార బాలికలు, గర్భిణీస్త్రీలు, పాలిచ్చే తల్లులపై ప్రత్యేక దృష్టి
13. నవజాత శిశువులు (యూనిసెఫ్ సహకారం)
14. బాల్య వివాహాలు (యూనిసెఫ్ సహకారం)

15. వికలాంగుల ప్రత్యేక అవసరాలపై గట్టిగా దృష్టి పెట్టడం

16. విద్యా హక్కు (యూనిసెఫ్ సహకారం)

17. పాఠశాలలను స్మార్ట్ పాఠశాలలుగా మార్చడం

18. వయోజనులు, ఇ-అక్షరాస్యత

19. గ్రామాలు - ఇ-గ్రంధాలయాలతో కలుపుకొని

20. స్థానిక అభివృద్ధిలో పూర్తిగా పాల్గొని తోడ్పడేలా ప్రజల సామర్ధ్యాన్ని నిర్మించడం

21. గ్రామ పెద్దలు, స్థానిక మార్గదర్శకులు ముఖ్యంగా మహిళలను గౌరవించే కార్యకలాపాలు

22. స్వాతంత్ర్య సమర యోధులు, అమరులు

23. పౌర కమిటీలను ఏర్పాటు చేస్తూ హింస, నేరాలు లేని గ్రామాలకోసం కార్యకలాపాలు ముఖ్యంగా యువతను చైతన్యపరచడం

24. గ్రామ క్రీడలు, జానపద కళలు, పండుగలు

25. ప్రజలలో హుందా తనాన్ని కలిగించేలా గ్రామ పాటను రూపొందించడం

26. గ్రామ దినోత్సవాన్ని జరుపుకోవడం

27. సామాజిక మినహాయింపు గ్రూపులు ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారి సమ్మిళితం, సమ్మేళనం కోసం క్రియాశీలక చర్యలు

28. అర్హతగల కుటుంబాలకు పింఛన్లు - వృద్ధాప్యం, వికలాంగులు, వితంతువులు

29. ఆమ్ ద్మీ బీమా యోజన వంటి బీమా పథకాలు

30. ఆరోగ్య బీమా - ఆర్ఎస్‌బివై

31. పిడిఎస్ - అర్హతగల అన్ని కుటుంబాలకు సార్వత్రిక ప్రవేశం

32. అర్హులైన కుటుంబాలన్నింటికి పింఛన్లు - వృద్ధాప్య, వికలాంగ, వితంతు

33. ఆమ్ ద్మీ బీమ యోజన వంటి బీమా పథకాలు

34. పిడిఎస్ - అర్హతగల కుటుంబాలన్నింటికీ సార్వత్రిక ప్రవేశం

## ఆర్థిక అభివృద్ధి

35. ఈ క్రింది వాటి ద్వారా ఉద్యానవనం పశుగణంతో కలుపుకొని విభిన్న వ్యవసాయ అనుబంధ జీవనోపాధులను ప్రోత్సహించడం

    - సేంద్రీయ వ్యవసాయం

    - భూసార కార్డులు

- శ్రీవంటి పంట ముమ్మర రకం
- విత్తన బ్యాంకుల ఏర్పాటు
- ఘన వ్యర్థ, ద్రవ వ్యర్థ పదార్థ నిర్వహణ, వర్మికంపోస్ట్
- గోబర్ బ్యాంకు, పశువుల దొడ్డితో కలుపుకొని కలపయేతర అటవీ ఉత్పత్తులు, పశుగణ అభివృద్ధికి విలువ చేర్చడం, సేకరించడం.
- గోబర్ బ్యాంకు, పశువుల దొడ్డితో కలుపుకొని పశుగణాభివృద్ధి
- సూక్ష్మ సేద్యం వ్యవసాయ సేవా కేంద్రాలు

36. గ్రామీణ పారిశ్రామికీకరణ పెంపుదల
    - పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ అప్లికేషన్లు
    - సూక్ష్మ సంస్థలు
    - పాడి అభివృద్ధి, ప్రక్రియ, ఫుడ్ ప్రాసెసింగ్
    - సాంప్రదాయ పరిశ్రమలు

స్వయం ఉపాధి, ప్లేస్‌మెంట్‌కోసం అర్హతగల యువకులందరి నైపుణ్యాభివృద్ధి

- ఎకో-టూరిజంతో కలుపుకొని గ్రామ టూరిజం.

### పర్యావరణ అభివృద్ధి

37. క్రింది వాటితో కలుపుకొని పచ్చదనం, పరిశుభ్ర గ్రామాల కోసం కార్యకలాపాల వృద్ధి
    - ప్రతి కుటుంబంలో, అన్ని ప్రభుత్వ సంస్థలలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, వాటిని సక్రమంగా వినియోగించేలా చూడడం
    - సముచిత ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ
